ఉన్నవారింట్లో
లేనిదేమిటో
ఆ ఇల్లాలికి
ఎలా తెలిసింది ?

# కుటుంబం

సామర్ల
లక్ష్మీరాజ్
కథ

''రోజుకు పది కూరలు చేస్తుందనుకో!! ఒక్కటీ రుచీ పచీ వుండదు. మానెమక్క విదిలించదు. ఆ పాడిగా నీళ్లుక్కారే కూరల్ని ఏం వేసుకు తింటాము చెప్పు? ఇహ అన్నం అంటావా? ఆ లావుపాటి రేషన్ బియ్యమే వండుతానంటుంది. చక్కటి సన్నబియ్యం తేవచ్చుగా...? ఉహూ తేరు!

మా మావగారు వున్నారా? ఆయనది అదో తరహా... కాళ్లీడ్చుకుంటూ సంచి ఊపుకుంటూ కాయగూరల మార్కెట్‌కి వెళతాడు. అంత ఆపసోపాలు పడి వెళ్లి — తీరా తెచ్చేది ఏమిటయ్యా? అంటే ఆకుకూరలు... టమాటాలూను? ఇంతగా రెక్కలు ముక్కలు చేసుకుని నేనూ ఆయనా ఉద్యోగాలు చేస్తున్నామా అబ్బే! ఏవీ విలువలేదు?

ఇంటి ఖర్చుకింద నెలకు వెయ్యి రూపాయలు... అక్షరాలు పది వందనోట్లు వాళ్ల చేతుల్లో పోస్తాము. మా మరుదులు మహా అయితే ఓ నాలుగు వందలు ఇస్తే గొప్ప?! అయినా ఏం లాభంలే! పిల్లలకోసం పాలు విడిగా పోయించుకుంటానా? అవి కాస్తా సాయంత్రం ఇంటికొచ్చేసరికి వుండవు. అయిపోతాయి.

ఇహ ఈయన సంగతి సరేసరి!! శ్రీరామచంద్రుడు. తల్లికి తండ్రికి ఎదురు చెప్పడు. నోరు విప్పడు!! ఒట్టి పిచ్చి మాలోకమనుకో...! పోనీ... విడిగా వెళ్లిపోయి వేరుకాపురం వుందామండీ అని అంటావా?? ఉహూ! ఉలకడు. పలకడు! నా బాధ ఎవరు అర్ధం చేసుకుంటారని? ఏవిటోనే అక్కా...? ముళ్ల మీద వున్నట్లు వుంటుందనుకో? కాస్త ఆ ఆఫీసులోనే విశ్రాంతి



దారికేది?!

ప్చ్! ఎవర్నివి ఏం ఉపయోగంలే...! అంతా తలరాత!! పుట్టింట్లో ఎంత సుఖపడే దాన్ని! ఎప్పుడూ పన్నబియ్యం, వేపుడు కూరలే వుండేవి! ఆ దర్జాయే వేరులే! ఎంతయినా తల్లి తల్లే! అత్త అత్తేగా!!''
గట్టిగా నిట్టూర్చింది రమణ.

ఆ... ఆఖరిమాట శుద్ధ అబద్ధమని

నాకు ఖచ్చితంగా తెలుసు! రమణకుమారి నాకు వరుసకు చెల్లెలు అవుతుంది. బంధుత్వంకంటే స్నేహమే ఎక్కువుంది మా మధ్య!

తాగి తాగి గుండె పాడై మొగుడు పోతే అష్టకష్టాలు పడి చదివించింది రమణని మా పిన్నమ్మ! చిన్నప్పటినుంచి ప్రతిదానికి తడుముకుంటూ బతికేసిన రమణ పుట్టింటి గొప్పలు చెబుతోంటే... అదీ నా దగ్గర నాకు భలే విడ్డూరంగా వుంటుంది!

సన్నగా చువ్వలా వుండి, పెద్ద పెద్ద కళ్లతో చామనఛాయలో చూడ్డానికి కళగా బానే వుంటుంది రమణ. డిగ్రీ పాసవగానే దాని అదృష్టం బావుండి సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగం వచ్చింది. ఆ జాబ్‌నీ... దాన్నీ చూసీ చూడగానే మనసుపడి కట్నం లేకుండా మరీ చేసుకున్నాడు దాని మొగుడు! అందరూ దాని భాగ్యానికి మురిసిపోయి మెచ్చుకున్నవారే! కానీ... ఇదేవిటి? ఇది ఇప్పుడిలా మాట్లాడుతోందీ అవి వినుపోవడం నా వంతయింది.

మా వంటమనిషి తెచ్చిన కాఫీ తాగుతూ "పర్లే! నా కష్టాలు ఎప్పుడూ వుండేవేగా? ఒకళ్ళు ఆర్చేవా? తీర్చేవా? వస్తాను! ఆఫీసునుండి తిన్నగా ఇటే వచ్చేశాను. పిల్లలు ఎదురుచూస్తుంటారు? ఆ మహాతల్లి ఏం వండి పడేసిందో ఏమిటో?" చిన్నగా సణుక్కుంటూ లేచింది.

గేట్‌వరకూ వెళ్లి దాన్ని పంపించి ఇంట్లోకి వచ్చాను.

m n m

ఆరోజు శనివారం! కాస్త తీరుబడిగా వుంటే... రమణా వాళ్లింటికి వెళదామని నిశ్చయించుకున్నాను. డ్రైవర్ రాలేదు. ఆటోలో వాళ్లింటికి చేరుకున్నాను. నేను వెళ్లేసరికి రమణ లేదు! పిల్లలూ కనపళ్లేదు నా కంటికి! వాళ్ల అత్తగారు మాత్రం —

"రామ్మా! రా! చాన్నాళ్లకు వచ్చావే!? ఇంట్లో అందరూ బావున్నారా? మీ అబ్బాయి ఏం చదువుతున్నాడూ?" సాదరంగా ఆహ్వానిస్తూ కుశల ప్రశ్నలు వేసింది. చిరునవ్వుతో సమాధానాలు ఇస్తున్నాను.

నాతో మాట్లాడుతూనే రమణ జాకెట్లు ఇస్త్రీ చేసింది. బటన్లు ఊడిపోతే కళ్లజోడు పెట్టుకుని మరీ కుట్టింది. ఇల్లంతా చెల్లా చెదురుగా పిల్లలు ఆడుకుని వదిలేసిన సామాన్లని అందంగా ఓ బల్లపై సర్దేసింది. చకచకా అన్ని పన్లు చట్టబెడుతూనే "తీసుకో అమ్మా! నేను చేసినవే!" అంటూ అరిసెలు, చేగోడీలు తీసుకొచ్చి పెట్టింది. రసగుల్లాలు... రస్‌మలయ్‌లతో బోరుకొట్టేసిన నాకు ఆ పిండివంటలు చూడగానే ప్రాణం లేచొచ్చినట్టయింది. రుచి చూస్తే ఎంతో బావున్నాయి.

"ఏవిటోనమ్మా! పాపం అసలే ఆఫీసులో అలసిపోయి వస్తుందా మా రమణా... ఈ పిల్లలు ఆదివారం వస్తే ఎక్కడైనా తీసుకెళ్లి తిప్పమని ప్రాణం తీసేస్తారనుకో! పాపం వాళ్ల మాట కాదన్లేక నా కొడుకూ, కోడలూ మార్నింగ్‌షోకి వెళ్లారు. అసలే ఒంటూపిరిదానిలా వుంటుంది. పిల్లలు ఏం విసిగిస్తున్నారో... ఏవిటో...?" ఆవిడ మాటల్లో ఎక్కడా తెచ్చిపెట్టుకున్న ప్రేమ కనిపించలేదు నాకు. నిజాయితీ ధ్వనిస్తోంది

ఆ కంఠంలో.

రెండు అయినట్టుంది. వెళ్దామని లేచేం తలో బయట ఆటో ఆగిన శబ్దం అయింది. బిలబిలమంటూ పిల్లలూ... ఆ వెనకే రమణా... వాళ్ల ఆయన లోపలికొచ్చారు. నన్ను చూస్తూనే సంబరపడిపోతూ "ఏవిట క్కా! ఇంత సర్‌ప్రైజ్‌గా వచ్చావు! బావగా రు బావున్నారా?" అని అడుగుతోంటే "ఆ..." అని

"రమణా! రేపు ఆదివారం సెలవేగా! మా ఇంటికి నువ్వూ... మీ ఆయనా భోజనానికి రండి" ఆహ్వానించి ఇంటికి వచ్చేశాను.

m n m

అనుకోకుండా ఆరోజు మా అత్తగారు వూర్నించి వచ్చింది. రమణకూడా ఒక్కతే వచ్చింది. వాళ్లయనకు ఏదో పని పడిందట.

రమణను చూస్తూనే ఓ రెండు ముక్క లు మాట్లాడి మా అత్తగారు గెస్ట్ రూంలోకి వెళ్లిపోయింది.

డైనింగ్ టేబుల్ దగ్గర కొసరి కొసరి వడ్డించాను పదార్థాలన్నీ. చివరగా ఐస్‌క్రీం ఇస్తూ "నీకిష్టమని చేశాను. మొహమాట పడకు" అన్నాను. అప్పటికే మా అత్తగారి భోజనం అయిపోయి అక్కడ్నించి వెళ్లిపోయి ంది.

వక్కపొడి చేతికందిస్తోంటే "అక్కా! దేనికైనా పెట్టి పుట్టాలంటారు. అది నిజమేనని అనిపిస్తుంది నిన్ను చూస్తుంటే! కోరినంత ఐశ్వర్యం... లంకంత ఇల్లు... ఇంటినిండా నౌకర్లు... చాకర్లు... దేనికీ లోటు లేదనుకో...

ఎంతయినా అదృష్టవంతురాలివి నువ్వు అంది. డ్రాయింగ్‌రూం అలంకరణ చూ స్తూ...

"అవును! అదృష్టవంతురాలినే! నీ దృష్టి లో నాకు దేనికీ లోటు లేదు. ఇప్పుడే

## సింహాసనం

రాజ సింహాసనంపై కూచోటానికి ఆహ్వానింపబడ్డ ఏకైక క్రికెట్ ఆటగాడు సి.బి.ఫ్రై. ఖాళీగా వున్న ఆల్బానియా సింహాసనంపై కూచోమని ఆహ్వానింపబడ్డాడు. ఎన్నో శతాబ్దాల కింద ఇదే సింహాసనంపై ప్రాచీన ఒలింపిక్స్ బాక్సింగ్ వీరుణ్ని ఆహ్వానించారు.



— అమ్మయుని రాజ్యశ్రీ

చూశావుగా! మనం కలిసి భోజనం చేశాము. మావారు లేరు. ఇంటికి అతిథి వస్తున్నా తీరిక చేసుకోలేని పేరున్న డాక్టర్! ఇహ మా అత్తగారు నోరు తెరిచి రెండు ముక్కలు మాట్లాడితే మూడో ముక్క మట్లాడదు. అది వాళ్ల కల్చర్. లంకంత కొంపలో నాకు మా అబ్బాయి... వాడికి నేనూ... తోడు అంతే! విస్పారమైన జీవితాలు మావి...

మా అత్తగారు ఏరోజూ మనవడ్ని గట్టిగా ముద్దుపెట్టుకుని ఎరగదు. అదే మీ అత్తగారు స్కూలునుండొచ్చిన నీ పిల్లకి ఆలనా పాలనా చూస్తుంది. రెక్కలు ముక్కలు చేసుకుని మనవళ్లకిష్టమైనవి వండిపెడుతుంది. నువ్వు అలసిపోయి వస్తావని ఇంటెడు చాకిరీ తనే చేస్తుంది. నీ చీర అంచులూ... ఫాల్ కూడా కుట్టిపెడుతుంది. వున్నంతలో వండి వారుస్తుంది. అయినా విసుక్కోదు. విన్నొక్క మాట అనదు. పైపెచ్చు ఆడపిల్లలు లేరని నిన్ను కూతురిలా మురిపెంగా చూసుకుంటుంది. అన్నయ్యా పిల్లలని మీ మరుదులు స్వయంగా వాళ్లని స్కూలు దగ్గర విడిచి వస్తారు.

అదే నా విషయంలో చూడు... ఒక్కసారి నేను ఏదైనా ఫంక్షన్లో లేటయి ఇంటికొస్తే నా కొడుక్కి బట్టలు మార్చి పాలు కలిపి ఇచ్చే దిక్కులేదు. పనివాళ్లు వాళ్ల డ్యూటీ చేస్తారేతప్ప ప్రేమ, ఆప్యాయతలను పంచి ఇవ్వరుగా...

మనవడి పుట్టినరోజు వస్తే ఓ ఖరీదైన డ్రెస్ కొని పంపించేస్తారు బహుమతిగా మా మావగారు. మీ మావగారిలా పిల్లల్ని భుజాల మీద ఎత్తుకుని ముద్దుచేయరు.

లక్షలుపోసి కొనుక్కున్న సభ్యత్వంతో కృత్రిమమైన క్లబ్బుల్లో చిలకపలుకులు పలికే మా అత్తామావలు సొంత మనుషుల మధ్య అనుబంధాలు పెంచుకోరు. ఎందుకంటే హైసొసైటీకదా. పాపం ప్రిస్టేజ్ ఇష్యూలే!

మీ వారిలా మావారు ఆదివారం వస్తూ పిల్లాడిని సినిమాకు తీసుకెళ్లలేరు. భార్యాపిల్లలకంటే డబ్బు సంపాదనలోనే ఆయనకు ఆనందం ఎక్కువ మరి!

నీకు కష్టమొచ్చినా... బాధపడినా... విలవిల్లాడిపోయే నీవాళ్లు నీ దగ్గరే వున్నారు. ఎప్పటికీ వుంటారు. ఇహ మీ ఆయన సంగతి అంటావా? నువ్వు చెప్పినట్టు అతనేమీ తెలివితక్కువవాడు కాదు. ఉద్యోగస్తురాలివైన నువ్వు అతిగా కష్టపడలేవనే ఉమ్మడిలో వున్నాడు. సమిష్టి కుటుంబాలలో ... అందరూ కలిపి డబ్బు వెచ్చించడంతో ఖర్చు తక్కువవుతుంది.

అందుకే వీసమెత్తు బంగారం లేని నీకు ఒంటెనిండా నగలు చేయించగలిగాడు. ఓ ఫ్లాట్ బుక్ చేశాడు. ఇదంతా నీకోసమేగా!! ఇహ వంటలు సంగతి అంటావా? ఎవరెవరి ఆర్థిక స్థితిగతులనుబట్టి వారి ఆహారపుటలవాట్లు వుంటాయి. ఇందులో బాధపడాల్సింది లేదు. నువ్వేదో మణిమాణిక్యాలతో తులతూగి వచ్చినట్లు కబుర్లు చెప్పకు!

మీ ఇంట్లో మనుషుల మధ్య ప్రేమ, ఆప్యాయత, మమతానురాగాలు... అనుబంధాలు వున్నాయి. అందులో భద్రత వుంది! విశ్రాంత వుంది!!

మావి డ్రాయింగ్‌రూమ్ ప్రేమలు! అంతా కృత్రిమత్వమే! తరచి తరచి చూస్తే

మా అందరివి తలో దారే! మావి ఒంటరి బ్రతుకులు!!

ఇవన్నీ నీకు తెలుసు! ఉమ్మడి కుటుంబాలలోని ప్రయోజనాలు నీకు తెలుసు! అందుకే గట్టిగా వేరుకాపురం వెళ్లలేకపోతున్నావు. అంతవరకూ బావే వుంది. కానీ... నీ వాళ్లని అలా ఆడిపోసుకోవడం ఎందుకు చెప్పు? వోటి దురద కాకపోతే! ఇంకెప్పుడూ మీవాళ్లపై చాడీలు చెప్పకు? ఉన్నదాంట్లోనే సంతృప్తి పడడం నేర్చుకో... జీవితాన్ని అర్థం చేసుకో...!

అయినా నాకంటే నువ్వే వెయ్యిరెట్లు అదృష్టవంతురాలివి. భాగ్యశాలివి'' సూటిగా ఎక్కుపెట్టిన శరాల్లా తగిలాయేమో నా మాటలు...

మౌనంగా అక్కడ్నుండి నిష్క్రమించింది రమణ!!

*

